క్లుప్తంగా

29న చలో కలెక్టరేట్



భిక్కనూరు : జిల్లాలోని భూమిలేని నిరుపేదలకు పోడుభూములను మంజూరు చేయాలని, ఇళ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇళ్లు నిర్మించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29న చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని చేపట్టినట్టు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు తెలిపారు. గురువారం ఆయన భిక్కనూరు మండలం జంగంపల్లిలో ఇందిరమ్మ ఇళ్లలో సౌకర్యాలు కల్పించాలన్నారు.

వైభవంగా అంబరీశుని జాతర



సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని భూంపల్లి గ్రామ స్టేజీ వద్ద గల అంబరీశుని గుట్టపై గురువారం జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని యువత పార్టీలకతీతంగా ముందుకొచ్చి ఉత్సవాలను చేపట్టారు. భక్తులకు భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. సర్పంచ్ లలితాబాయి, ఎంపీపీ గైని అనసూయ రమేశ్, మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్ రావు, ఉప సర్పంచ్ సాయిలు, ఆలయ కమిటీ చైర్మన్ రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ తదితరులున్నారు.

కూలీల హాజరు పెంచాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : ఉపాధి పనులు చేపట్టేందుకు హాజరవుతున్న కూలీల సంఖ్యను మరింత పెంచాలని నాగిరెడ్డిపేట ఎంపీడీవో రఘు సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని రాఘవపల్లి గ్రామశివారులో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన భూమిని చదును చేసే పనులను గురువారం ఆయన పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శులు కృష్ణమూర్తి, మల్లికార్జున్ ఉన్నారు.

ప్రతి నర్సరీలో 10వేల మొక్కలు నాటాలి



కామారెడ్డి రూరల్ : మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో 10 వేల మొక్కలు పెంచాలని ఎంపీవో మలహరి సూచించారు. గురువారం మండలంలోని లింగాయిపల్లి, కోటాల్‌పల్లి గ్రామాల్లో ఆయన నర్సరీలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దేమె అపర్ణ రవి, జోనకంటి మంజుల బాలయ్య, కార్యదర్శులు అనిల్, గంగుబాయి, ఫీల్డ్ అసిస్టెంట్ భూపతి ఉన్నారు.

బడిలో చేరిన బడిబయటి పిల్లలు



నిజాంసాగర్(జుక్కల్): బడిబయట ఉన్న ఇద్దరు చిన్నారులను గురువారం మండల విద్యాశాఖ సీఆర్పీ నర్సింలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేర్పించారు. మండల కేంద్రానికి చెందిన ఇద్దరు విద్యార్థులు బడి మానేసి బడిబయట ఉంటున్నారు. బడిమానేసి బడిబయట ఉంటున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి బడిలో చేర్పించారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం రామ్‌చందర్, ఉపాధ్యాయుడు వెంకటేశం తదితరులు ఉన్నారు.

ఆయిల్‌పామ్ పంటలు సాగు చేయాలి



నిజాంసాగర్(జుక్కల్): తక్కువ ఖర్చుతో అధిక లాభాల కోసం ఆయిల్ పామ్ పంటలను సాగు చేయాలని విశ్వతేజ ఆయిల్ ఫామ్ మేనేజర్ మల్లేశ్వర్‌రావ్ రైతులకు సూచించారు. గురువారం మండలంలోని గాలీపూర్, ముగ్దుంపూర్ గ్రామాల రైతులకు రైతు వేదికలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వచ్చే రైతులను అన్నిరకాలుగా ఆదుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు లక్ష్మారెడ్డి, లక్ష్మీనారాయణ, ఉద్యానవనశాఖ అధికారిణి సంతోషి, వ్యవసాయశాఖ క్లస్టర్ ఎఈవో గ్రీష్మ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



పిట్లంలో ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



లింగంపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో..



తాడ్వాయి ఎంపీడీవో కార్యాలయం ఎదుట..



తాడ్వాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

ఓటును హక్కుగా భావించాలి



నస్రుల్లాబాద్‌లో..

జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఓటును హక్కుగా భావించాలని అధికారులు అవగాహన కల్పించారు. కార్యాలయాల్లో అధికారులు, సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. – సాక్షి నెట్‌వర్క్



డీపీవోలో పోలీసులు..



గోపాల్‌పేటలో విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు



భిక్కనూరులోని సౌత్‌క్యాంపస్‌లో..



జంగంపల్లిలో..



భిక్కనూరు పోలీస్ స్టేషన్‌లో..



లింగాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో..



రాజంపేట బాలికల పాఠశాలలో..



బిచ్కుందలో విద్యార్థి రేణుకకు జ్ఞాపికను అందజేస్తున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్



జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా సర్వలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



దోమకొండలో విద్యార్థుల మానవహారం



దోమకొండలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యులు తిర్మల్‌గౌడ్



బాన్సువాడ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో..

షబ్బీర్‌ను సన్మానించిన నేతలు



గాంధీభవన్‌లో షబ్బీర్ అలీని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భిక్కనూరు : ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన మహ్మద్‌అలీ షబ్బీర్‌ను సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలుయాదవ్ గురువారం కలిశారు. ఇసన్నపల్లి సర్పంచ్ గుడిసె రాములు ఉన్నారు. అలాగే ప్రభుత్వ సలహాదారుడిగా నియమితులైన షబ్బీర్‌అలీని భిక్కనూరు మండలం జంగంపల్లి కాంగ్రెస్ నేతలు గురువారం హైదరాబాద్‌లో కలిసి సన్మానించారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సార్గ నరేష్, బాబు, రమేష్, నర్సింలు, సిద్ధరాములు పాల్గొన్నారు.

బాన్సువాడ నుంచి..

బాన్సువాడ : మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో షబ్బీర్ అలీని బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. షబ్బీర్ అలీని కలిసిన వారిలో కాంగ్రెస్ నేతలు నార్ల రత్నకుమార్, యలమంచిలి శ్రీనివాస్ రావు, ప్రతాప్‌సింగ్, సోమశేఖర్, కమలాకర్‌రెడ్డి, మాసాని శ్రీనివాస్‌రెడ్డి, కొత్తకొండ భాస్కర్, నార్ల సురేష్, నార్ల రఘు,నాయకులు తదితరులున్నారు.

టీఎన్‌జీవో సంఘం ఆధ్వర్యంలో..

కామారెడ్డి అర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల శాఖల సలహాదారుడు షబ్బీర్‌అలీని, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావును గురువారం టీఎన్‌జీవో సంఘం నాయకులు హైదరాబాద్‌లోని వారివారి నివాసాల్లో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరాల వెంకట్‌రెడ్డి, బి.సాయిలు, కేంద్ర సంఘం కార్యదర్శి ఎం.నాగరాజు తదితరులున్నారు.



సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో..



టీఎన్‌జీవో సంఘం ఆధ్వర్యంలో..

బీబీపేట నుంచి..

బీబీపేట : రాష్ట్ర ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వ్యవహారాల సలహాదారుడిగా నియమితులైన షబ్బీర్ అలీని గురువారం మండల కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కలిసిన వారిలో మండల అధ్యక్షుడు సుతారి రమేష్, శ్రావణ్‌కుమార్, చంద్రాగౌడ్, మహేష్, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చదువులో ప్రత్యేకత చూపాలి



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : విద్యార్థినులు చదువులో తమ ప్రత్యేకతను చూపాలని సాఫ్ట్‌వేర్ డెవలపర్ కేసీ పెద్ది నరసింహారాజు అన్నారు. గురువారం మండలంలోని మర్కల్ స్టేజీ వద్ద బాలికల డిగ్రీ గురుకుల కళాశాలలో 5 ఈ చాంపియన్ ప్రొఫైల్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాధిక, వైస్ ప్రిన్సిపాల్ రేణుకా, 5 ఈ చాంపియన్ ప్రొఫైల్ కో–ఆర్డినేటర్స్ ఉజ్మా సుల్తానా, డాక్టర్ శ్రావణి తదితరులున్నారు.

నూతన ఓటర్ల రిజిస్ట్రేషన్ క్యాంప్

కామారెడ్డి టౌన్ : జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ముందు మంగళవారం నూతన ఓటర్ల రిజిస్ట్రేషన్ క్యాంపును నిర్వహించారు. నూతన ఓటర్లతో నరేంద్ర మోడికి మద్దతుగా రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, కౌన్సిలర్ మోటూరి శ్రీకాంత్, నరేందర్ తదితరులున్నారు.



విద్యార్థులకు టై,బెల్ట్‌ల వితరణ



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని చీనూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం మండలకేంద్రం గోపాల్‌పేటకు చెందిన చకిలం ప్రవీణ్‌కుమార్ తన తల్లి సుశీలమ్మ జ్ఞాపకార్థం టై, బెల్ట్‌లను వితరణ చేశారు. ప్రవీణ్ కుమార్ ప్రతిఏడాది తన తల్లి జ్ఞాపకార్థం మండలంలోని ఏదో ఒక పాఠశాలలో విద్యార్థులకు రూ.10వేల సామగ్రిని వితరణ చేస్తారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రసాద్, జీపీ కార్యదర్శి సరేందర్, ఉపాధ్యాయులు శ్రీలత, నాగలత, శగుఫ్తనసీమ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

సౌకర్యాలను వినియోగించుకోవాలి



బాన్సువాడ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న సౌకర్యాలను విద్యార్థులకు సద్వినియోగం చేసుకోవాలని బోర్లం సర్పంచ్ సరళ అన్నారు. గురువారం ఆమె జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం వెంకటరమణ, రైతుబంధు మండల డైరెక్టర్ దేవేందర్‌రెడ్డిలతో కలిసి విద్యార్థులకు మంజూరైన రెండో జత యూనిఫారాలు పంపిణీ చేశారు.

కార్యదర్శులతో సమీక్ష

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం విశ్వకర్మ యోజనపై మండలంలోని గ్రామ పంచాయితీల కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులతో లాగిన్ పాస్వర్డ్ క్రియేట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేంకటేశ్వర్లు, ఏపీవో శివకుమార్, మండల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వెంకట్రాంరెడ్డి వర్ధంతి

కామారెడ్డి టౌన్ : రాజాబహదూర్ వెంకట్రాంరెడ్డి వర్ధంతిని ఆర్‌బీవీఆర్‌ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో నిర్వహించారు. ట్రస్టు చైర్మన్ చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ప్రతినిధులు రాజ్‌కుమార్, భీమ్‌రెడ్డి, గంగారెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

కేజీబీవీలో జాతీయ బాలిక వారోత్సవాలు

రాజంపేట : జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'బేటీ బచావ్ బేటీ పడావ్' ప్రోగ్రామ్‌లో భాగంగా జిల్లా మహిళా సాధికారత కేంద్రం జాతీయ బాలిక వారోత్సవాలు రాజంపేట కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటలు, పాటలు, డ్యాన్సులు, స్పీచ్, కార్యక్రమాలు నిర్వహించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జిల్లా సంక్షేమ అధికారి బావయ్య మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలో నిలవాలన్నారు.

కార్యక్రమంలో సర్పంచ్ ఆముద సౌమ్య, సీడీపీవో శ్రీలత, రోషన్మా, సీడబ్ల్యూసీ చైర్మన్ సత్యనారాయణ, స్వర్ణలత, డీసీపీవో స్రవంతి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ పాటిల్

కామారెడ్డి అర్బన్ : బీసీ సంక్షేమ సంఘం జిల్లా క్యాలెండర్‌ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం తన చాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సాప శివరాములు, ప్రతినిధులు అల్వాల గోపాల్, హాజీ అబ్దుల్‌అజీజ్, జొన్నల రమేష్, జొర్రిగల నర్సయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కొత్తపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర వృత్తిదారుల సంఘం..

భిక్కనూరు : వడ్డెర వృత్తిదారుల సంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను భిక్కనూరు సీఐ తిరుపయ్య, ఎస్సై సాయికుమార్‌లు గురువారం ఆవిష్కరించారు. కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సూర రాజు,భిక్కనూరు మండల అధ్యక్షుడు కొమ్మరాజుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వల్లపు మహేష్, ప్రతినిధులు వల్లపు ఆనంద్, వల్లెపు మహిపాల్, వల్లపు సంతోష్, దండుగుల బాబు, కొమ్మరాజుల స్వామి, ప్రభాకర్ తదితరులున్నారు.



భిక్కనూరులో వడ్డెర వృత్తిదారుల సంఘం..



ఎంపీడీవోల సంఘం క్యాలెండర్..

ఎంపీడీవోల సంఘం..

కామారెడ్డి క్రైం : మండల పరిషత్ అభివృద్ధి అధికారుల సంఘం జిల్లా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కలెక్టర్ జితేశ్ వి పాటిల్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, రాష్ట్ర కమిటీ సంయుక్త కార్యదర్శి చిన్నారెడ్డి, కోశాధికారి బాలకృష్ణ, ఎంపీడీఓలు అనంత్ రావ్, వెంకటేశం, శంకర్, బాలకిషన్, రాజవీర్, పూర్ణచంద్రోదయ కుమార్, సతీష్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాపోటీలు



బాన్సువాడ రూరల్ : మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం క్రీడాపోటీలు నిర్వహించారు. విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర పోటీలు నిర్వహించారు.

కోదండరాంకు ఎమ్మెల్సీపై హర్షం



కామారెడ్డి టౌన్ : ప్రొఫెసర్ కోదండరాం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికపై తెలంగాణ జన సమితి పార్టీ నాయకులు గురువారం జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో సంబురాలు జరుపుకున్నారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్, నీలనాగరాజు, పూల్‌సింగ్‌రాథోడ్ తదితరులున్నారు.

సంక్షిప్తం

ఉచిత కంటి పరీక్షలు



బిచ్కుంద(జుక్కల్) : మండల కేంద్రంలో గురువారం డైమండ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి వైద్యుడు ఓంప్రకాశ్ 40 మందికి పరీక్షలు చేశారు. 8 మందికి బోధన్ లయన్స్ క్లబ్ కంటి ఆస్పత్రికి రిఫర్ చేశారు. కార్యక్రమంలో డైమండ్ లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు డాక్టర్ రాజు తెలిపారు. గోపాల్, శ్రీధర్‌రెడ్డి, డాక్టర్ రవి పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో సత్ఫలితాలు..

బాన్సువాడ రూరల్ : శారీరక వికలాంగులైన విద్యార్థులకు ప్రతిరోజు ఫిజియోథెరపీ చేయడంతో సత్ఫలితాలు వస్తాయని బాన్సువాడ భవిత కేంద్రం ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ గంగాధర్ అన్నారు. గురువారం భవిత కేంద్రంలో విద్యార్థులకు ఫిజియోథెరపీ చేశారు. ఐఈఆర్‌పీఎస్ వెంకటపద్మ, వసంత్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.

చెక్కు అందజేత



దోమకొండ : మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సరికొండ లింగారెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా, ఆయన కుటుంబానికి గురువారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. మృతుడు లింగారెడ్డి భార్య సరితకు ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏండీ సలీం, ఇతర నాయకులు ఉన్నారు.

బీఆర్‌ఎస్ నేతకు ఘన నివాళులు

నిజాంసాగర్(జుక్కల్): మహమ్మద్‌నగర్ మండలంలోని దూప్‌సింగ్‌తాండ గ్రామ పంచాయతీ బీఆర్‌ఎస్ నాయకుడు, మాజీ సర్పంచ్ బలరాంనాయక్ చిత్రపటానికి గురువారం బీఆర్‌ఎస్ నేత, మాజీ జెడ్పీచైర్మన్ దఫేదార్ రాజు ఘన నివాళ్లు అర్పించారు. బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాదుల సత్యనారాయణ, గున్కుల్ సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, సర్పంచ్‌లు చందర్‌రాథోడ్, లక్ష్మీనారాయణ, లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో నవదుర్గ వ్రతం

కామారెడ్డి అర్బన్ : స్థానిక శ్రీశారదామాత ఆదిశంకర ఆలయంలో పున్నమి సందర్భంగా గురువారం శ్రీనవదుర్గ సామూహిక వ్రతం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో హాజరుకాగా ఆలయ కమిటీ తరపున పూజాసామాగ్రి అందజేశారు. అన్నదానం చేశారు.